సంపత్‌రెడ్డి మృతి బాధాకరం

- ఎంపీపీ మేకల కళింగరాజు
- జిల్లా, మండల పరిషత్ కార్యాలయాల్లో 'పాగాల'కు ఘననివాళి
- రాజవరంలో అంతిమయాత్రలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

జనగామ రూరల్ : పాగాల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, అధికారులు

జనగామ రూరల్, డిసెంబర్ 5 : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అధికారులు అన్నారు. జడ్పీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీ మేకల కళింగరాజు, జడ్పీ డిప్యూటీ సీఈవో వసంత, ఎంపీడీవో హసీం మంగళవారం సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేకల కళింగరాజు మాట్లాడుతూ తోటి ఉద్యమకారుడు మరణించడం తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రతి ఒక్కరినీ తమ్మీ అని ఆప్యాయంగా పలకరించే సంపత్‌రెడ్డి మరణం చాలా బాధాకరమన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు.

అంత్యక్రియలకు హాజరైన శ్రేణులు..

పాగాల సంపత్‌రెడ్డి పార్థివదేహానికి తన సొంత గ్రామమైన చిల్పూరు మండలంలోని రాజవరంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరై నివాళులర్పించారు. సంపత్‌రెడ్డి మరణవార్త జీర్ణించుకోలేక పోతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తిని జనగామ జిల్లా కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, జడ్పీటీసీ నిమ్మతి దీపిక, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జనగాం వీరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బొల్లం శారద, బండ లక్ష్మి, సర్పంచులు ఎర్ర సుజాత, సానబోయిన శ్రీనివాస్, ముక్క రాజయ్య, తేజావత్ కల్యాణి, లచ్చిరాంనాయక్, గండి లావణ్యాప్రవీణ్, నాయకులు యేళ్ల సంతోష్‌రెడ్డి, సింగరి ప్రశాంత్, కొండబోయిన రాజు, బండ వెంకటేశం, బంద్ర సత్తయ్య, ప్రేమ్‌సాగర్, నామాల భాస్కర్, సంపత్, బాలకృష్ణ, ఇబ్రహీం, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి..

రఘునాథపల్లి : పాగాల సంపత్‌రెడ్డి మృతదేహాన్ని జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, ఏఎంసీ డైరెక్టర్ శివరాత్రి రాజు, ఎంపీటీసీ శాగ నాగరాజు, నాయకులు ఇల్లందుల సంపత్, మేడె అశోక్, కొంరయ్య, యాదగిరి, మూడు తిరుపతి, బొంగు ఐలయ్య, వివిధ గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌యాదవ్

ఉద్యమాన్ని ముందుండి నడిపించిన సంపత్‌రెడ్డి..

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 5 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని పాగాల సంపత్‌రెడ్డి ముందుండి నడిపించారు. తన వ్యాపారాన్ని సైతం పక్కన పెట్టి ప్రతి రోజూ హనుమకొండ నుంచి ఇక్కడికి వచ్చి రాత్రి వరకు ఏదో విధంగా ఉద్యమాన్ని చేపట్టేది. విద్యార్థులతో, కుల సంఘాలతో జాతీయ రహదారిపై రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టేవారు. హైదరాబాద్ నుంచి వచ్చే మంత్రులు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి వస్తున్నారంటే పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకునేవారు. 14సూత్రాల కమిటీ చైర్మన్ తులసిరెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చినప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేశాడు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సంపత్‌రెడ్డి చిన్న వయసులోనే మృతి చెందడం మా అందరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

- గట్టు సుదర్శన్,
ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు

సంపత్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్ దంపతులు

'పాగాల'కు జడ్పీటీసీ బేబీశ్రీనివాస్ నివాళి

జఫర్‌గఢ్, డిసెంబర్ 5 : జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్ దంపతులు మంగళవారం రాజవరంలో పాగాల సంపత్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంపత్‌రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తిమ్మంపేట సర్పంచ్ మంద మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, జోగు స్వామి, ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి..

దేవరుప్పుల : జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం ఆయన స్వగ్రామమైన రాజవరానికి మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. సంపత్‌రెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ఈదునూరి నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, బబ్బూరి శ్రీకాంత్, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, ధరావత్ రాంసింగ్, సొసైటీ వైస్‌చైర్మన్ నక్క రమేశ్, డైరెక్టర్ కొత్త జలేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, కోతి ప్రవీణ్, ఖాసీం, దేవరుప్పుల సర్పంచ్ ఈదునూరి రమాదేవి కోలుకొండ సర్పంచ్ కూర్నాల రవి, మేకల సంపత్, వంగ అర్జున్, గడ్డం రాజు, ఆలకుంట్ల యాదగిరి, తిరుమలేశ్, హనుమంతు, తాటిపల్లి మహేశ్, జేరిపోతుల సాయిలు, వెంకటేశ్వర్లు, కాడబోయిన యాదగిరి, ఉడుత రాజ్‌కుమార్, రాజన్న పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరుప్పుల, డిసెంబర్ 5 : పెదమడూరు గ్రామానికి చెందిన గొడిశాల అచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని మంగళవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనేత బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ గ్రామనాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు బండారు రాములు, చంద్రగిరి సంపత్, పానుగంటి కృష్ణ తదితరులు ఉన్నారు.

'పాగాల' హఠాన్మరణం తీరని లోటు

రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి

సంపత్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హఠాన్మరణం పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్వగ్రామంలోని రాజవరంలో సంపత్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అందరితో కలిసి పని చేసి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయానికి ఎంతో కృషి చేశారని అన్నారు. సామాన్య కార్యకర్త నుంచి ఎన్నో పదవులు అలంకరించి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మరో పక్క పార్టీ జిల్లా బాధ్యతలు మోస్తూ పార్టీకి అంకితభావంతో పని చేశారని అన్నారు. పార్టీ ఆయన కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనుకయ్యగౌడ్, నాయకులు ముశిని రాజుగౌడ్, గంధమల్ల నరేందర్, షబ్బీర్, నక్కపిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలియ చిట్టిబాబు, బీఆర్‌టీయూ జనగామ జిల్లా అధ్యక్షురాలు కొమ్మాల ఎల్లమ్మ, గౌరవ అధ్యక్షురాలు రేణు క, ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల, జిల్లా పరిషత్ అధికారులు సంతాపం ప్రకటించారు.

సోమేశ్వరాలయంలో పూజలు

పాలకుర్తి, డిసెంబర్ 5 : స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి క్షీరగిరిక్షేత్రంలో మంగళవారం భక్తులు పూజలు నిర్వహించారు. కార్తీమాసాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తెల్లవారుజామునే స్వామి దైవదర్శనం కోసం ఆలయానికి తరలివచ్చారు. స్వామి వారి గర్భగుడిలోని శివలింగంకు ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేశారు. పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయంలో పలువురు భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. కొండ దిగువ ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో, సుబ్రహ్మణ్యస్వామి చండికా అమ్మవారికి భక్తులకు పూజలు చేశారు. భక్తులకు ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనం చేశారు.

సోమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే కడియంను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్, డిసెంబర్ 5 : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కడియం శ్రీహరిని కలిసిన వారిలో ఒబులాపూర్ సర్పంచ్ నీరజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్‌కుమార్, కొమురయ్య, జనార్దన్, కుమార్ తదితరులున్నారు.

8న సామూహిక సత్యనారాయణ వ్రతాలు

బచ్చన్నపేట, డిసెంబర్ 5 : మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో ఈ నెల 8న సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరుపుతున్నట్లు ఆలయ పూజారి గణపురం ఆనంద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ఉదయం9-30 గంటలకు ప్రారంభమయ్యే పూజలలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. సత్యనారాయణ పూజలకు సంబంధించి పూజా సామగ్రి కోసం ప్రతి ఒక్కరూ వెయ్యి చెల్లిస్తే ఆలయంలోనే సామగ్రి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆనంద్ కోరారు.

VISWAMBHARA COLLEGE OF EDUCATION

Approved by NCTE and Affiliated to Kakatiya University, Warangal
Khammam Road, Bollikunta, Khila Warangal (Mandal),Warangal-506 005, Telangana State

ADMISSION NOTIFICATION FOR B.ED B-CATEGORY SEATS

Candidates seeking admission in to **B.Ed** course under B-Category seats for the **Academic Year 2023-24** should apply in the prescribed application form available in the college office on all working days. Last date for submission of application is **05:00pm on 15.12.2023**. Admissions will be made as per the guidelines issued by TSCHE.

Date:05.12.2023 *Sd/- Secretary & Correspondent*

Contact No.s: 9948262646, 9440556304 8886536969